

## వాల్ రైటింగ్ రాసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..

**తొలి అక్షరం/మంథని:** పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గోడపై వాల్ రైటింగ్ రాశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పార్టీ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు విజయవంతం చేయాలని కోరారు.


## మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట





**తొలి అక్షరం/మరిపెడ:-ఎప్రిల్ 9:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మరిపెడ బంగ్లా గ్రామంలో మాకుల గుడిలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,మాజీ ఎమ్మెల్యే,ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ నెహ్రూ నాయక్ మరియు యువ నాయకులు అభినవ్ రెడ్డిఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,నాయకులు యుగంధర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు..

## బార్ అసోసియేషన్ నాయకులకు సన్మానం



**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 9:** మెట్ పల్లి బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ లను మెట్లచిట్టాపూర్ విడిసి ఆధ్వ ర్యంలో బుధవారం ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,మీరు న్యాయ పరంగానే కాకుండా సామాజికంగా కూడా చేసిన సేవలు వృ ధా పోలేవని అన్నారు.ఈ కార్యక్రమంలో విడి సి అధ్యక్షులు దండిక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అమ్మిగల్లా ఆంజనేయు లు,కోశాధికారి సదిరెం పెద్దగంగారాం, నాయకులు గడ్డం పెద్ద సాయిలు,ఎల్ల నరసయ్య,రాజారపు రాజన్న, తంగళ్ళపల్లి సాయిలు,చింతకుంట శంకర్, పులి సంజీవ్ పాల్గొన్నారు.

## పలువురు నాయకుల సన్మానం

**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 9:** మెట్ పల్లి పట్టణానికి చెందిన వి విధ నాయకులు కలసి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహ న్ రెడ్డి మరి యు ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివా స్ లను శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మా జీ బీసి నాయకులు పిప్పర శేఖర్ మాట్లా డుతూ,మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్ర మం లో న్యాయవాది చింతకుంట శంకర్, నాయకులు బొ డ్డు సుధాకర్,సజ్జ నపు కృష్ణానంద్,గంటా ప్రవీణ్ రావు, గుండు ప్రభాక ర్,నర్సింహా చారి,తోగిటి లక్షినారాయణ,గన్నారపు దేవేందర్ తది తరులు పాల్గొన్నారు.



# అన్నా నవీన్ అన్న మీకు జన్మదిన శుభాకాంక్షలు

● ఎమ్మెల్సీ నాగర్కుంట్ల నవీన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మొగిలిగిద్ద వాస్తవ్యుడు గుట్ట రాజు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్09:** ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కి జన్మదినం సందర్భంగా మొన్న ఆదివారం శ్రీరామనవమి రాములోరి జన్మదినం తో పాటు ఎమ్మెల్సీ నాగర్ కుంట నాగరెడ్డి జన్మదినం కూడా జరగడం మన అందరికీ శుభదాయకం. శ్రీరామనవమి శుభ సందర్భంగా శ్రీరాములోరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు మన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జన్మదిన కూడా ఆరోజే కావడం శుభదాయకం. ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా ఈరోజు మొగలిగిద్ద వాస్తవ్యులు, నాగర్ కుంట నవీన్ రెడ్డి వీరాభిమాని గుట్ట రాజుతో పాటు మొగిలిగిద్ద బిఆర్ఎస్ నాయకులు ఈరోజు ప్రత్యేకంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకొని శాలువా కప్పి పూలదండలు వేసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు కార్యక్రమంలో గుట్ట రాజ్ తో పాటు అనుమారి రాజు కిరణ్ శరత్ కార్తీక్ శ్రీకాంత్ జాంగిర్ అరుణ్ మహేందర్ అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

● బిజెపి పాలిత రాష్ట్రాలు, తెలంగాణకు మధ్య పెట్రోల్, డీజిల్ రేట్ 13 రూపాయల వ్యత్యాసం ● 500/- కే వంట గ్యాస్ హామీ ఏ కుటుంబానికి నెరవేర్చని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ● బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్09:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 16 నెలలు కావస్తున్న ఏ ఒక కుటుంబానికి కూడా 500/- కే గ్యాస్ ఇయ్యకుండా కాలయాపన చేస్తున్న పరిస్థితి, ఆనాడు దేశ విభజన నుండి ఈనాటి వరకు మతాల మధ్య చిచ్చు పెట్టి ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ,ఉజ్వల పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందించిన ఉచిత గ్యాస్ సిలిండర్ ద్వారా అలాగే సబ్సిడీగా 350/- గ్యాస్ కొనుగోలు చేసిన ప్రతిసారి వారి యొక్క అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. మరి 500/- కే గ్యాస్ సిలిండర్ అని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కరి అకౌంట్లో కూడా సబ్సిడీ డబ్బులు జమ చేయక ప్రజలు రాత్రనకా, పగలనకా బ్యాంకుల చుట్టూ తమ యొక్క సబ్సిడీ డబ్బులు పడతాయేమో అని 1000 కండ్లతో ఎదురుచూస్తున్నారు అలాగే గత యూపీఏ కాంగ్రెస్10 సంవత్సరాల పాలనలో చేయని స్కాములు, నెరవేర్చని హామీలు కుప్పలుగా ఉన్నాయి అధికారంలో ఉన్నాం కదా అని మీరు ఏం మాట్లాడితే అది నమ్మే పరిస్థితులు తెలంగాణ ప్రజలు లేరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అందుకే సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడానికి ఆలోచించే పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిందిగా షాద్నగర్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తున్నాం.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలి

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది వెంకటరెడ్డి, యువ నాయకుడు చిన్న రాంరెడ్డి



**తొలి అక్షరం/కురవి ఏప్రిల్ 9:** మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలం లోని 43 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి యువతీ యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ పథకాన్ని గొప్పవారంగా భావించి ఎన్నడు ఏ ప్రభుత్వాలు కూడా చేయని ఒక గొప్ప సాహసం చేసి నిరుద్యోగులకు అండగా ఉందని మరొకసారి నిరూపించుకున్నది అందుకే నిరుద్యోగ యువతీ యువకులందరూ స్వయం ఉపాధి కింద ఈ పథకాన్ని మీకు అందిస్తూ ఐదు లక్షల మందికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులు అందరికీ చేకూరే విధంగా 6000 కోట్లతో చేపట్టనున్న ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది 60% శాతం నుంచి 80% శాతం వరకు రాయితీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది కావున ఈనెల 14వ తారీకు వరకు అర్హులైనటువంటి యువతీ యువకులందరూ అప్లికేషన్ పెట్టుకుని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము అని వేలేకరుల సమావేశం లొ తెలియచేసినారు

# రైతులకు అవగాహన సదస్సు



**తొలి అక్షరం/నరసింహులపేట ఏప్రిల్ 9:** మండలంలోనిపడమటి గూడెం గ్రామపంచాయతీ నందు రైతులకు వచ్చేవానా కాలం సీజన్లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. ఈ యాసంగీ సీజన్లో వరి కోతలు జరుగుగుతాన్నాయి. రైతులు వచ్చే వానాకాలం కోసం సమాయత్తం గా ఉండాలని అన్నారు. ఈ దశ లో గ్రామాలలో పర్యటించి విత్తనకొనుగోలు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సూచించారు . 1) వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి .2)గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు. 3) బిజి-3 పేరుతో చలామణి అవుతున్న HT పత్తి విత్తనాలకు జి ఈ ఏ సి ( GEAC) అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం మరియు సాగు చేయడం నేరము. 4) నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జిఎస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలి 5)కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి 6)రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. 7) లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. 8) గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదు. 9) కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలి. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి. 10) బీటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై జి ఈ ఏసి అప్రూవల్ నెంబర్ తేదీ , సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన పాకెట్ పై ఉన్న సమాచారంలో సరి చూసుకోవాలి. 11) విత్తన ప్యాకెట్ను బిల్లును, సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి. 12) రైతు కొను గోలు చేసే సమయం లో మీరు కొనదలచిన రకం/ వంగడం/ హైబ్రిడ్ యొక్క లక్షణాలను డీలర్ దగ్గర తెలుసుకొని, ఏదైనా పంప్లేట్ లాంటివి అడిగితీసుకోవడం వలన కొంత వరకు క్షత్ర స్థాయి ఇబ్బందులను ఎదుర్కొన వచ్చు. 13. కానుకలు , గిఫ్టులు ఎరగా చూపి రైతులను ఆకట్టుకో దలచిన కంపెనీ లను నమ్మి మోసపోకండి.. అట్టి కంపెనీ వివరాలను మాకు తెలిపితే వెంటనే చర్యలు చేపడ తాం. పై సూచనలు రైతులకి తెలిపరచడమే ఈ సమవేశాల ముఖ్య ఉద్దేశమని అనిజి. వినయ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి, బుధవారం తెలిపారు. రైతులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం..!!


● పంట నష్టపోయిన రైతులకు ధైర్యాన్ని నింపిన ఎమ్మెల్యే..





**తొలి అక్షరం/నెల్లికుదురు/ఏప్రిల్ 9:** రైతులు వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడవద్దుఅని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ రైతులకు భరోసా ఇచ్చారు.పకృతిపరంగా సంభవించే పంట నష్టం రైతుల పాలిట శాపంగా మారిందనిరైతులకు భరోసా ఇస్తూ. బుధవారం మండలంలోని రాజుల కొత్తపల్లి, కాచికల్లు ఆలేరు మునిగల వీడు. గ్రామాలలో పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించారు.వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, అకాలవర్షంతో వరి, మామిడి తోట, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని, తక్షణమే నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదే శించారు. రైతులు కష్టపడి పండించిన వరి,పంటలు చేతికందే. సమయంలో ప్రకృతి వైపరీత్యంతో అపార నష్టం జరిగిందని, ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న వారు నష్టపోయిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రస్తుతం తాము రైతులు నష్టపో కుండా కృషి చేస్తున్నామ న్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కొరకు పాటుపడే ప్రభుత్వమని రైతు సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తులో రైతులను ఆదుకోవడానికి ఆదుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ , జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి. జిల్లా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుగ్లోతూ బాలాజీ నాయక్.తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్ నాయక్ ,తూళ్ల నరేందర్, నాయకులు, బైరిఅశోక్ గౌడ్ ఎడమల్ల రామచంద్ర రెడ్డి. అశోక్ నాయక్ మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారు లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా శ్రీ మూర్తి నాగరాజు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్9:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాచారం డివిజన్ అధ్యక్షుడిగా శ్రీ మూర్తి నాగరాజు ఎన్నికయ్యారు. నాచారంలో డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఉప్పల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు ఏర్పుల నాగరాజు,చిదురాల యాకస్వామి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ మూర్తి నాగరాజు,ప్రధాన కార్యదర్శి సతీష్,కమిటీ సభ్యులు మధు,అనిల్,రవి,సురేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ మూర్తి నాగరాజు మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి,ఉప్పల్ కో-ఆర్డినేటర్లు వేర్పుల నాగరాజ్,చిదురాల యాకస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. నాచారం గ్రామ పెద్దలు గౌడెల్లి రామకృష్ణ,వేర్పుల నర్సింగ్ రావు,మింద్రాల స్వామి, పోగుల వెంకటరమణ రమణారెడ్డి,హరిబాబు,బండారి రఘు,ఐలోని మల్లేష్ పాల్గొన్నారు.

